చుకొని వచ్చిన నాకు వీళ్ళు చేసినదిఇదా. నాలో బాధ కన్నీరు రూపములో తిరగ బోయేసరికి ఆయనకు చేరువయ్యేను. ఆయన నాబాధని వూహించినట్లుగా చేయిలేసారు వూరడిస్తున్నట్లుగా–ఆయన చెయ్యిని మృదువుగా తీసుకొని కన్నీటిని చిరునవ్వుగా మార్చుకొన్నాను. "బచ్ పన్ కీ దిన్ క్యాదిన్ హై—" నిజమే నువ్వెవరివి? నీనగల విలువెంత? ఇవన్నీ గుర్తించని బాల్యంనాటి స్నేహం–చిన్ననాటి చెలిమి ఎంత హాయైనది.

★

# రాజేశ్వరి

**— శ్రీరామచంద్రమూర్తి**

అతను తలుపు చేరలాగి తాళం వేస్తున్నాడు. ఆమె మేడమీద నిలబడి చూస్తూనే వుంది. అతనావిధంగా ఇంచుమించు మూడునెలలనుంచి వస్తున్నాడు రోజు అతను తలవంచుకొనే వెళ్ళిపోతున్నాడు మనిషికి తగ్గలావున్నాడేమో మడమలమీదనడుస్తుంటే మదపుటేనుగు నడకలాగుంటుంది. ఆమెకు ఆ నడక టక్ చేసినప్పుడు కనుపించే చిన్నగుమ్మడికాయంత బొజ్జను, చూడు, తనలో తానే నవ్వుకొంది. అదృష్టపు బొజ్జేమో అనుకొనేదామె. ఒక్కొకరోజు తనకెందుకతనిగురించి అన్న ఆలోచన కూడ ఆమెకు కలుగకపోలేదు. కాని అది గాలి వీసి రాలిపోయే పండుటాకులాంటిది, అయినా తనకి అతనికి ఏమిటి సంబంధం ప్రస్తుతం ఏంలేదు ఇకముందు–

ఆ ఆలోచనే ఆమెకు ఎదుట మహాసముద్రంలా తరించడానికి వీలు లేకుండా ఉండిపోయింది. అతనికంటే తనే పెద్దేమో కావచ్చు రాధ కృష్ణునికంటే పెద్దదికాదా।

కాని తను ఈ కృష్ణారావుకి మేనత్త కాదు, అతను గేటుదాటి వెళ్ళిపోయాడు. ఆమె వెనక్కు తిరిగింది. తిరిగిన వెంటనే ఆమెకుకన్పించేది గోపికావస్త్రాపహరణంచిత్రం. నగ్నశరీరులయిన గోపికలు, "తోయము వెడలిరండు తొయ్యలులారా" అనే పోతరాజుగారి కృష్ణుడు.

"మా మానహరణ మేల మానుము కృష్ణా" అంటూ రెండు చేతులు పైకెత్తి కటివరకు నీటిలో నిలబడ్డ వల్లవకాంతలు

తనెన్నడు ఎవరిని ఆ విధంగా ప్రార్థించలేదు. తను గోపిక కాదు, కాలేదు తన కృష్ణుడు గోపీనాథుడయిన నాడు తను తప్పకుండా గోపికవుతుంది.

"రాజేశ్వరి" పిలుపు క్రింద నుంచి వస్తూంది. తన భర్త పిలుస్తున్నారు.

"ఆ ఏం కావాలి" రాజేశ్వరి విసుక్కుంటూనే క్రిందకు దిగింది.

"అహ! నే వెడుతున్నా" ఆయన ప్రతిగా ఇచ్చిన సమాధానం

ఆ సమాధానం ఆమెకు కొత్తగాదు, పెండ్లయిన నాటి నుంచి వస్తూంది ఆ ఆచారం ఎప్పుడయినా ఏనాడయినా ఎక్కడికని అడిగితే మాత్రం

"ఆఫీసు పనిమీద హైద్రాబాద్ వెడుతున్నా" అంటారు

ఆయన హైద్రాబాద్ వెడతారో, మరెక్కడికి వెడతారో ఆమెకు తెలుసు

ఆయన వెళ్ళిపోయారు. వెళ్ళిపోయిన తరువాత తలుపు జారవేసింది. ఎదుట తమ పెండ్లినాటి ఫొటో కనిపిస్తూంది వెనక్కు తిరిగిన ఆమెకు.

తనింకా ఆనాటికి పరికిణీలు కట్టుకొని పమిట వేసుకొనేది ఇంకా ఈనాటి కన్నా చాల సన్నగా వుండేది,

"రాజేశ్వరి కిద్దరు సవతి పిల్లలున్నారు" తనకు భర్త ఇచ్చిన వివాహ కానుక.

తను కావనలేదు. కావాలని, ఎక్కడున్నారని అడగలేదు.

"వారు మన దగ్గరకు రారులే" ఆయనే అన్నారు

తను ఏమని అడగలేదు

ఈనాటి వరకు అడగలేదు

కాని తరువాత అదే తెలిసింది.

తమకు ఇష్టం లేకుండా రెండో పెళ్ళి చేసుకొన్నందుకు మామగారు అత్తగారు అల్లుని వెంట ఇద్దరు ఆడపిల్లలని పంపించమన్నారు.

సాయంకాలం రంగమ్మ వచ్చి తలుపు కొడుతుంటే మెలకువ వచ్చిందామెకు. బద్ధకంగా లేచి తలుపు తీసింది.

"అయ్యగారి కోసం వచ్చారమ్మా!" రంగమ్మ దొడ్లో గిన్నెలు తోమడానికి వెళ్ళిపోతూ అంది.

"రండి కూర్చోండి" రాజేశ్వరి నిద్ర మత్తు వదలించుకొని ఆహ్వానించింది.

"లేరండి" అతను కూర్చొంటూనే అడిగాడు.

"హైద్రాబాద్ వెడతానన్నారు, పొద్దుటే వెళ్ళిపోయారు కాఫీ తెస్తానుండండి" రాజేశ్వరి గుండె పూర్వం కన్నా ఎక్కువ వేగంతో కొట్టుకో సాగింది. అనుకోని సంఘటన తలవని తలంపుగా జరుగుతూంది.

"అబ్బే ఎందుకండి నాతో పనుందని రమ్మన్నారు" అతను కుర్చీలోంచి లేచాడు.

"రాజేశ్వరి వంట ఇంటివేపు వెళ్ళేది వెనక్కి తిరిగినది.

"కాసేపు కూర్చొండి, కాఫీ త్రాగి వెడుదురుగాని" ఆమె ప్రార్థనగా

అన్నది

వేడికాఫీ తయారుచేసింది- తనహృదయంకూడా చాలా వేగంగా కొట్టుకొంటుంది.... శరీరం మరీవేడిగా వుంది.

"అనవసరంగా శ్రమ తీసికొంటున్నారు-" అతను కాఫీ అందిపుచ్చుకుంటూ అన్నాడు

కావాలనే ఆమె అతన్ని స్పృశించినది ఇదివరకు పురుషుడ్ని స్పృశించకకాదు- అవేడి తెలియకకాదు- అతడివల్ల కలిగే అనుభూతిని చవిచూడాలనీ క్రొత్తదైన ఆనందాన్ని అనుభవించాలని ఏనాడో ఆమెలో అణగినిద్రాణమయిన కోర్కెలను తిరిగి మేల్కొల్పాలనీ-

"మీపేరు కృష్ణారావు కదూ-"

అవునన్నట్లుగా తలఊపాడతను- ఖాళీకప్పు బల్లమీదపెట్టిలేచి నిల్చున్నాడు అతను.

రెండురోజులు పోయింతర్వాత రాజేశ్వరి కృష్ణారావు కోసం కబురుచేసింది. కబురంటే ఎక్కడికో పంపనవసరం లేదు. ఎదురుగుండా ఉన్న ఆచార్యులగారింటిలోనే వుంటున్నాడు కృష్ణారావు- తనభర్త పన్చేసే అఫీసులోనే పనిచేస్తున్నాడు. పోతే తనభర్త ఆఫీసర్,అతను గుమస్తా-

ఏనాడయినా అతని రూమ్‌కిటికీతీయడం తటస్థించితే ఆరూమ్‌లో ఏమూల ఏమున్నదీ కనిపించేదామెకు. సాధారణంగా ఉండే పిల్లలగదిలా వుండదది ఉండదంటే ఉండా ఉండకపోదు

ఎదుటి గోడకి ఒకసితార కేలండర్ గాలివేయడంవల్ల అదే అప్పుడప్పుడూ రెపరెపమంటుంటే కొంచెం దానికి పైగా లేటుంది— అంతకన్నా ఆ గోడకేమీ లేవు-

ఆచార్యులుగారు మాత్రంగదికి తెల్లని వెల్లు వేయించారు కూతురి వివాహసందర్భములో-

"అమ్మా వచ్చారమ్మా" పనిమనిషి వచ్చిచెప్పింది కిటికీలోంచి బయటకు చూస్తున్న రాజేశ్వరితో-

"చూడండి కృష్ణారావుగారు నాకు ఈ వేళ ఒక కవరొచ్చింది. ఇంగ్లీషులో వుంది- ఎవరువ్రాశారో నాకు ఇంగ్లీషు రాదు" చదివిపెట్టమన్నట్లుగా కవరందిచ్చిందామె. ఇంగ్లీషు రాదాతనకీ- తను అడిన అబద్దానికి ఆమెకే ఆశ్చర్యం వేసింది- తాను చదవని ఇంగ్లీషు నవల వుండదు.

కృష్ణారావు చదివి తెలుగులో అనువదించి చెప్పాడు.

అది గుంటూరునుంచి వచ్చింది తన భర్తవ్రాశారు బహుశా రెండునెలల వరకు రానని—

అంతకన్నా చెప్పుకోదగ్గ సమాచారం లేదు- ఉన్నా రాజేశ్వరికి కావల్సినవి అందులోని విశేషాలుకాదు—

ఉత్తరాన్ని ఆమె తనకోర్కెసాధించడానికి మార్గదర్శినిగా ఉపయోగించుకొంది.

"ఈ వేళ ఆఫీసుకుసెలవా?" ఆమెకు తెలిసినా కృష్ణారావు నోటినుంచివినాలనే తలంపుతో అడిగింది.

"అవునండీ సెకండ్ సాటర్ డే" అతను ఉత్తరం మడిచి తిరిగి కవర్‌లో పెడుతూ అన్నాడు.

అతని ముఖంలో తనమీద ఎటువంటి భావాలున్నాయో అని పరీక్షించసాగింది.

మేఘాలులేని ఆకాశం ఎంతనిర్మలముగా ఉంటుందో, అలలులేని చెరువు ఎంతప్రశాంతముగా ఉంటుందో, నిశరాత్రిలో నివశించేపల్లె ఎంత హుందాగా ఉంటుందో అల్లాగుందతని ముఖం.

"ఈవాళ సినీమాకు దేనికయినా వెడతారా, సెలవుకదూ"

"ఏమోనండి, అప్పటికి బుద్ధిపుడితే" కృష్ణారావు మాటలలో రాజేశ్వరి తనఆఫీసరుగారి భార్య అన్నభావం ధ్వనించకపోలేదు.

"లీలామహల్లో నిన్న క్రొత్తదేదో వచ్చినట్లుంది"

ఏమో అన్నట్లుగా చూశాడతను

"అమ్మా పనయిపోయింది వెళ్ళిపోతున్నా" తడిచేతులు పమిటచెంగుకు తుడుచుకుంటూ నిలుచుంది రంగమ్మ.

"రంగమ్మా డబ్బుఏదో కావాలన్నావు కదూ" రాజేశ్వరి జ్ఞాపకం తెచ్చుకుంటూ అడిగింది.

"అవునమ్మా, చిన్నదాన్ని అత్తారింటికిపంపాలి. ఏమయినా అరిసెలు, అవీ చేద్దామని అనుకుంటున్నాను.

"దేవి వాకూ తెచ్చి పెట్టు" నవ్వుతూ పదికాగితం ఆమెచేతిలో పెట్టింది రాజేశ్వరి.

"మీరు తీవాలేకానమ్మా" రంగమ్మ పదికాగితం చెంగునముడికట్టుకుని, చుట్టూ త్రిప్పి బొడ్డువద్ద దోపుకుని వెళ్ళిపోయింది వెళ్ళేది తలుపులు దగ్గరగా లాగి మరీ వెళ్ళింది.

ఏమిటి ఆమెభావన తన మనసులోని భావం రంగమ్మా గ్రహించకలిగిందా మనసులోనే అనుకొంది రాజేశ్వరి. రంగమ్మ వెళ్ళగానే "నేను వస్తానండి" అంటూలేచాడు కృష్ణారావు-

"సాయంకాలం సినీమాకు వెడదాం రండి అరె అయినా మరచిపోయా, ఈ వేళ నాపుట్టినరోజు మాఇంటిలో భోంచేయాలి" రాజేశ్వరి నవ్వుతూ వీధితలుపులుగడియవేసింది-

"అబ్బే ఇప్పుడెందుకండి" సిగ్గుపడుతూనే అన్నాడు కృష్టారావు- ఒంటరిగా వున్న ఆడదానితో తనేనాడు మాట్లాడలేదు- అందులోను ఈమె తన ఆఫీసర్ భార్య ఆయనకు తెలిస్తే—ఎంతో కష్టపడిసంపాదించుకున్నాడు ఈ గుమస్తా ఉద్యోగమయినా-

"ఎందుకేమిటి- మీరుమాట్లాడకుండా రండి"

ఆమెశాశించినట్లుగా అంది ఆమె మాటలలోనున్న ధ్వనికి ఆశ్చర్యపోయాడు కృష్ణారావు—

ఏమిటీతనమీద ఆమె భావన తననేనాడు ఎవరుకూడ అందగాడనికూడ అనలేదు. కాలేజీలోకూడ అమ్మాయిలు తననేనాడు అదోలాచూడలేదు, చివరకు తన మేనమామ కూతురు వసంతకూడ తనవైపు కన్నెత్తి చూడలేదు. ఏనాడూ.

వంటింట్లోకి వెళ్ళిపోతున్న రాజేశ్వరిని ఒకమారు పూర్తిగా చూశాడు కృష్ణారావు. ఆమె అందంగా ఉంటుంది- అసలు తనకి అందమనే భావం వర్తమానంలో ఆమెనుచూచే కలిగింది పోత పోసిన విగ్రహంలా ఏదు జగద్విఖ్యాత శిల్పిచేతిలో మలచబడ్డ శిలావిగ్రహంలా ఉంటుంది-

"రండి, మడికట్టుకుంటారా"

రాజేశ్వరి మడిబట్టలాగుంది కచ్చాపోసి కట్టింది-

"కృష్ణారావు ఆమెచుచూస్తూనే లేచి నిల్చున్నాడు- "వడుగయిందికదూ" సంధ్యావందనం చేస్తాడని, వైదికం అంటే మంచి అభిమానం ఉందని ఆచార్యులుగారు చెప్పగావింది, ఆమె చాలా మారులు-

కృష్ణారావు భోంచేస్తూవుంటే ఎందుకో రాజేశ్వరికి కనులవెంట కన్నీరు ఆమెకు తెలియకుండానే రాసాగినాయి తను తనభర్తకేనాడు ఆవిధంగా వడ్డనచేయలేదు-ఒకవేళ తనభర్తకా కోరిక ఉన్నా తనే ఆ కోరికను మొదలంటా నరికివేశాను-కారణం ఆయనకి తను రెండవభార్య ఆయనంటే తనకి ఇష్టంలేదు- తనంటే ఇష్టమో కాదో తనకు తెలియదు-అలాఅని సంసారం చేసింది చాలాకాలం వరకు ఆయన కోరే కోర్కెలు అసహ్యంతోనే నెరవేర్చేది నీవు నెరవేర్చావని మెచ్చుకొనేవారు కాదు, నెరవేర్చలేదని బాధపెట్టేవారు కాదు. ఆయన కోరిక, దాహం తీర్చుకున్నవెంటనే, ఆయనకి సంబంధంలేదు అయనెవరో తనెవరో తిరిగి రాత్రికే అదయినా రాత్రి పదకొండు గంటలకి కాని అయన ఒంటికిపచ్చేవారుకాదు అ సమయానికి తను నిద్రపోయేది ఒకవేళ నిద్రపోకపోయినా నటించేది.

పాపం ఆయనే పెట్టుకొన్ననాడుతిని తిండి తినేవారు ఆ విధంగా జరిగిందని విసుక్కొనేనారుకూడా కాదు, ఆయనకి కావలసింది మాంసనిర్మితమైన తన శరీరం దానికి తనేనాడు అడ్డు చెప్పలేదు మనసును రాయి చేసుకొని, మమతలను ముడిపెట్టి దేహంగాలలో ప్రజ్వరిల్లే అసహనాన్ని అదుపులో పెట్టుకొని, అచేతనంగా వున్న తనతో, తనవతతానుగా తృప్తిచెంది వెళ్ళిపోయేవారు.

తిరిగి రాత్రికే!

"మజ్జిగ పోయండి" చేయి ఎండుపోతుంటే కృష్ణారావు మొహమాటపడితూనే అడిగాడు.

ఇదేం తిండి. వయసులోనున్నవారు తినే విధం ఇదేనా? ఉగ్గుత్తికలోంచి ఆమె మాటలు పెలువడ్డాయి. క్రొత్తది ఉల్లి అవకాయపెట్టారు రుచిచూసి చెప్పు,"గిన్నిలోని అన్నం వడించి జాడీలోంచి అవకాయ తీసివేసిందామె.

అతనిని సంబోధించడంలో జరిగిన మార్పుకు ఆమెకే ఆశ్చర్యం వేసింది. కాని ఆ విధంగానే తనకు నచ్చినవారిని సంభోధించాలనుకొందామె ఆమె భావనకుకూడ కృష్ణారావు అడ్డు చెప్పలేదు.

కృష్ణారావు భోంచేసి సావడిలోకి

వచ్చాడు. ఎదుట టేబుల్‌మీద కృష్ణ విగ్రహం పిల్లన గ్రోవితో నిలబడిఉంది. బల్లమీద రాధికా స్వాంతనం పుస్తకం సగం తెరువబడివుంది.

రాజేశ్వరి కృష్ణారావు వెళ్ళిపోగానే అతనుతిన్న కంచం తొలిచి పెట్టుకుంది అతను నీ శరీరంలో తను ఏకత్వం వాంచించేటప్పుడు అతను భుజించిన కంచానికి వచ్చిందా

భోంచేస్తూనే ఆమె ఆలోచించ సాగింది. తను చేసే పని నీతిగలదేనా ఏది నీతి?లోకమంటే ఏమిటో తెలియని తనకు, లోకమంటే ఏమిటో తెలిసికొని ఇది అంతా భ్రమ అనుకొని విశ్రమించే వానికి వివాహం చేయడం నీతేనా,

రాజేశ్వరి గ్లాసుడు మంచినీళ్ళు త్రాగి తిరిగి ఆలోచించసాగింది.

సంఘం వ్రేలెత్తి చూపెడుతుంది- ఫలానా ఆఫీసర్ గారిభార్య ఫలానా వానితో కులుకుతుంది చూడండహో అని. దానికి బుద్ధిలేదు- మంచి, చెడ పదాలకు వ్యత్యాసం తెలియని అజ్ఞాని. ఏమితెలియనీ వెర్రి గొల్లది ఇంతకాలం సంఘంసంఘంఅంటూనే తను సగమయిపోయింది. గతించిపోయే యవ్వనాన్నితిరిగి ఇస్తుందా సంఘం. మహాకాలనీరధిలో కలిసిపోయే యవ్వనప్రాయనదిని ప్రోగుచేయగలదా సంఘం

"సంఘం, సంఘం" అని విలపించడం పిరికివాళ్ళు చేయవలసినది

కృష్ణారావు తనకికావాలి. దానికిఎన్ని అడ్డంకులున్నా తనుదాటటానికి సిద్ధమే- అతనుతన కృష్ణుడుకావాలి- తను అతని రాధకావాలి- తనయవ్వనవనం బృందా వనముకావాలి- తన అధరామృతం యమునా తీరంకావాలి- తమ కలయికే వేణునాదంకావాలి-

ఆమె భోజనంచేయలేదు- చేయలేక పోయింది గిన్నెలన్నీ సర్దిదొడ్డిలో పడవేసింది.

అన్నంగిన్నెలో ఇంకాఅన్నం ఉందన్నసంగతికూడా ఆమెకు తెలియలేదా సమయంలో.

"ఏంచేస్తున్నావు కృష్ణా" వంటింటి తలుపు గొళ్ళెం పెడుతూ అడిగింది రాజేశ్వరి!

చదువుతున్న పుస్తకాన్ని ఆమెచూడకుండా ఉండాలన్నట్లుగా మూసివేసాడు కృష్ణారావు.

పాపం భుక్తాయాసంగా ఉన్నట్లుంది కాసేపు పడుకుంటావా?"

"వద్దండీ, అయినా పడుకోవాలంటే రూమ్‌ఎదుటిగా ఉంది"

"ఏం, ఇక్కడపడుకోకూడదా" ఆమె మాటలలో అనునయం, అధికారం, ప్రార్థన విలయబద్ధంగా విన్పించాయి కృష్ణారావుకు.

"పద పైనపడుకుందుగాని"రాజేశ్వరి శాసించింది.

ప్రేమతో కూడినశాసన.

"లేను మరలావస్తానండి. కొంచెం పనుంది" కృష్ణారావు అస్పష్టంగా జవాబి

చ్చాడు

"ఎప్పుడు" గుమ్మానికి అడ్డంగా నిలబడి నిలదీసి అడిగిందామె.

"సాయంకాలము సినీమాకు వెడదాం, నీవురాకపోతే నామీద ఒట్టే" రాజేశ్వరి తలుపుతీసింది

కృష్ణారావు మెట్లుదిగాడు.

ఆరాత్రి సినిమాకు వెళ్ళివచ్చాం తరువాతగేటుదగ్గరే కారుదిగుతున్నాడుకృష్ణారావు.

"కృష్ణా, నేను ఆడదాన్ని కదూ" కారుఆపుచేసి కండ్లు మిటకరించి కృష్ణారావు కండ్లలోకి చూస్తూ అడిగిందామె.

"అబలనుకాదు" కృష్ణారావు భుజం మీద చేయివేస్తూ అడిగింది

"ఇంత పెద్దఇంటిలో, ఒంటరిగా, ఒక్కర్తనేపడుకోడానికి భయంవేస్తూంది" అతనిభుజంమీద వాలిపోతూ గారంగుడుస్తున్నట్లందామె.

"నాకుసాయంగా పడుకోవూ" అతని చుబుకం పట్టుకొంటూ అడిగిందామె.

తెల్లవారింది స్నానం చేసి జుట్టు తుడుచుకొని పాయలను విరబోసుకొని అద్దంలో చూసుకొంటూ, కూనిరాగం తీస్తూ నుదుట కుంకుమపెట్టుకుంటుంది రాజేశ్వరి.

అద్దములోనే కన్పించారు ఆచార్యులు గారు గేటుతలుపుతీస్తూ

తేరుచూర్ణంలో పెట్టిన వైష్ణవ నామాలు భుజంమీదనుంచిజారే యజ్ఞోపవీతం లుంగికి బొడ్డుప్రక్కన చుట్టబెట్టిన తంబాకుపట్టి ఆయనఎందుకువస్తున్నారో రాజేశ్వరికితెలుసు, ఆయనడిగేప్రశ్నకి సమాధానం ఆమె ఇదివరకే సిద్ధం చేసుకొంది. ఎందుకయినా మంచిదనీ ఆయన రాకుండానే మేడమీదకుపోయే మెట్ల తలుపుగొళ్ళెం పెట్టింది.

ఏమో ఆయనమాటలువింటే చిన్ని కృష్ణుడు భయపడతాడేమో!

"అమ్మా, రాజీ!" మెట్లు ఎక్కుతూ పిలిచారు.

"రండి, బాబాయిరండి" ఆప్యాయంగా ఆహ్వానించింది. ఆఆప్యాయతలో కల్మషంలేదు తనాఇంటికి వచ్చిననాటి నుంచి ఆయనపట్ల గౌరవం, ఆప్యాయత పెరిగాయిగానీ తరగలేదు ఎవరూలేని తనకాయనేతండ్రి.

ఆదరించే వారులేని తనకాయనతల్లివ కుటుంబవిషయాలలో సలహా ఇవ్వడానికి ఆయనస్నేహితుడు.

"అల్లుడు ఇంటిలోలేడా" అచార్యులుగారు పట్టతీసి ఒక మారుచుట్టు నోటిలో పెట్టుకుంటూ అడిగారు లేదనట్లుగాతలూపింది రాజేశ్వరి,

"పద్మా వంతెకా అత్తవారింటిలోనే ఉందా బాబాయి" జుట్టు దువ్వుకుంటూ అడగిందామె

"ఆ. ఇంకా అక్కడే ఉంది. అతనింకా కలకత్తా నుంచి రాలేదట వచ్చాతీసికెడతాడుట. ఆ మరచిపోయా రాత్రి కృష్ణారావు ఇంటికిరాలేదు. ఎక్కడికెళ్ళాడో ఏమిటో మీ ఆయనతో కాని వెళ్ళాడా"

ఆయన లౌకికుడు కోయు వ్యవహా

రాలలో ఆరితేరినవాడు ఎంతో మందికి తెల్లవారేలే స్త్రీ వలహాలివ్వగల సమర్థుడు

ఆయనతో వెళ్ళినట్లు లేదు బాబాయి రాజేశ్వరికి మనస్సులో భయం కలుగక పోలేదు. కానీ భయంకన్న ఆయన దగ్గరున్న చనువే బలవంతురాలై అబద్ధమాడించింది.

"అల్లుడుజోడు క్రొత్తది కొన్నాడేమిటీరాజీ" గుమ్మం ప్రక్కగా నున్న జోళ్ళజత చూస్తూ అడిగారాయన

ఈమారు తను అబద్ధమాడినా చెల్లదు అనీ కృష్ణారావువని ఆయానికి తెలుసు.

"ఎవరో నాకోసం ఇంటిలోకి వెడుతున్నారు వస్తానమ్మరలా" అంటూనే లేచారు. ఆచార్యులు గారు గుమ్మం వరకు సాగనంపిందామె

"చూడమ్మా రాజీ గుట్టుగా అన్నిపోతే బాధలేదమ్మా జాగ్రత్త" ఆయన వెనక్కి తిరిగి అన్నారు.

"బాబాయి" రాజేశ్వరి కండ్లలో కన్నీరు తిరిగి ప్రవాహమయింది ఆయన మీదే వాలిపోయింది.

"ఇదేమిటీరాజీ చిన్నేమన్నాను" కండ్లనీరు ఆయన పైనున్న తువ్వాలతో తుడుస్తూ బుజ్జగించారు

"రాజీ, నీబాధ నాకు తెలుసమ్మాని అది ప్రకృతి ప్రకోపించే శక్తి దానికి ఎదురొడ్డడానికి మానవులం మన్మ

## జలుబుకు మందు పాము విషమే!

న్యూఢిల్లీ,

జలుబుకు అసలు మందు వాడనవసరంలేదని ప్రకృతిసంబంధమైన రోగనిరోధక శక్తి జలుబును అరికట్టగలదని చెబుతారు. ఇటీవల తాష్కెంట్ లోని శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేసి చేసి బహుచక్కటి మందుకనిపెట్టారు. ముక్కులో రెండు చుక్కలు పాము విషం వేసుకోండి సరి పోతుంది అని సెలవిచ్చారు. పాము విషంలో అనేక పదార్థాలు ఉంటాయట. వైప్రాక్షిన్ అనే పేరుతో మరొక విష మిశ్రమం తయారు చేసి పది రోజుల పాటు 70 మంది రోగులపై జరిపిన ప్రయోగాలలో వీరు ఫలితాలను సాధించారని తెలిసింది పాము విషానికి మరింతగా గిరాకి పెరిగితే సర్పజాతి అంతరించి పోతుందేమో!

సాధ్యం కాదు ఏరుదాటింతడవాత ప్రతీ వాడు గొప్పకబుర్లు చెబుతాడమా ఆసుడి గుండాలలో చిక్కుకున్న వారికి కాని అబాధ నర్థంచేసికొనే శక్తి ఉండదు. నిన్నుభగవంతుడు చల్లగాచూస్తాడు”

ఆయన వెళ్లిపోయాడు.ఆయనవెళ్ళిన వైపే కన్నీటిలో చూస్తూ నిలబడింది రాజేశ్వరి

సుమారు రెండునెలలు సనయాసముగా గడచిపోయాయి. రాజేశ్వరీ ఏనాడూ అనుభవించని ఆనందమును అనుభవిస్తుంది-

సంఘం వ్రేలెత్తి చూపకమానలేదు ఆమె ఆనందాన్ని సహించలేక- ఆచార్యుల గారింట్లోనే అది అంకురార్పణ అయింది-

ఒకరోజు___

ఆచార్యులు భార్య దీనికినాందివాక్యం పలికినది- కోడలు దానికి ప్రస్తావన చేసింది-

“ఎంత ఇదయితే మాత్రం హద్దుండొద్దా। గౌరవ కుటుంబములోపుట్టి అది తెగించి రమ్మందే అనుకో.... చదువుకున్నవాడు, యోగ్యుడు అతనికయినా బుద్ధుండొద్దా” కోడలుకూర్చొని అత్తతలలో పేలుచూస్తూ అంటుందావిడ సాగదీసుకొంటూ___

“అందుకే వృద్ధబ్రాహ్మడు శాంతిలేకుండా సన్యాసులవెంటబడ్డాడు. యీ ఆశ్రమమనీ, అదనీ తిరుగుతుంటాడెప్పుడూ” ఒళ్లో మనుమరాలిని కూర్చోపెట్టుకొని జడ వేస్తూఅంది అత్తగారు.

ఆచార్యులు గారు మండువాలో ఉయ్యాలమీద కూర్చొని భాగవతంచదువుతున్నారు అత్తాకోడల మధ్య సంభాషణ ఆయన వినకపోలేదు.

“అంతా భగన్మాయ” అనే ఆయనకి రాజేశ్వరీలో దోషం కన్పించలేదు-పైగా ఆమె చేసినది మంచిపనే అనిపించింది.

ఎంతమంది అనేకవిధాలుగా పతనమవడం ఆయనకు తెలుసు. అది పతనమయ్యేవారికి పతనమవుతున్నామనే భయం కలుగబట్టే ఎవరికీ తెలియకుండా పారిపోవడం, నిర్ణీతస్థలాల్లో కలుసుకోవడం, అల్లరిపడడం జరుగుతుంది. తప్పు చేస్తున్నామనే భయం వాళ్ళనే పీడిస్తుంది-

కానీ రాజేశ్వరీ తప్పుచేయలేదు ఆమె దృష్టిలో చేయలేదు. అందుకే సంఘానికామె వెరువలేదు- లోకానికామె భయపడలేదు।

అయినా ఆమె సంఘానికి యెందుకు భయపడాలి తండ్రి న్యాయ మార్గంలో నడచిననాడే దా కొడుకును నడవమని బోధించగలిగేది- ఆమెపట్ల ఏంన్యాయం చేసింది.

నలభయి ఏండ్లవాడికి పద్దెనిమిదేళ్ళ పిల్లను కట్టబెడటమా సంఘముచేసిన పెద్దమేలు. వేడిరక్తం కలిగినవాళ్ళకి అనేక ప్రగాఢమయిన కోరికలు కలుగుతుంటాయని సంఘానికి తెలియదా? ఆకోర్కెలను తీర్చుకోవడానికిదేముడుఅడ్డొచ్చినా ఒక్కొకరు వెనుకాడరు-రాజేశ్వరీకూడ అంతే___

అందుకే ఆయనకు రాజేశ్వరీ అంటే అమితమైన ప్రేమ

అంతేకాదు ఆమెభర్త గురించి కూడా పూర్తిగా తెలుసు_ కొన్ని వ్యామోహాల వల్ల అయినవారితో దెబ్బలాడి కన్నబిడ్డలను దూరముచేసుకొన్న అతను రాజేశ్వరీకి సరయినన్యాయం చేకూర్చలేక పోయాడు-

ఏవిధంగా చేకూర్చగలడు, తనబిడ్డ వయసులోఉన్న భార్యః

అందుకే ఆమెను వదిలి వెళ్ళిపోయి నట్లు వెళ్ళిపోయాడు-

"కృష్ణారావునుగదిఖాళీ చేయించుదాం" కోడలంటోంది-

"ఆ శ్రమమీకేమీ అవసరంలేదే,అత నేనాడో ఖాళీచేసాడు ఇంకా నోరుమూసు కొని పడుండండి." ఆచార్యులుగారు మండువాలోంచే అన్నారు

తిరిగి మాటలు జరుగలేదు—

కృష్ణారావు దృష్టిలోకూడా కొన్ని విచిత్రసంఘటనలు పడకపోలేదు- తాను ఆఫీసుకు వెడుతుంటే, వస్తుంటే తనను చూసి చాలామంది నవ్వుకుంటున్నారు. వినీవిన్పించనట్లుగూడా మాటలు అనే వాళ్లు-

"వాడికేరా చూసీచూసీ మంచిదాన్ని ట్టాడు-పదికాలాలపాటుకూర్చొనితిన్నా తరగనిఆస్తిః"

"ఛః ఆస్తులూనా కావాల్సింది మానం మర్యాదా అవసరంరా? వీడికన్నా అవిడే పెద్దది, రేపు వీధిలోకొచ్చి నిలబడ గలరా భార్యాభర్తలుగా?" కళ్ళజోడుసవ

## భ్రాంతి

అప్పుడప్పుడైనా
గొప్పగొప్పవాళ్ళు వచ్చినపుడు
అలనాపాలనాలేని రహదారులు
కొన్ని
చాలా అందంగాముస్తాబౌతాయి
కలో? నిజమో తెల్సుకోలేనంత
వేగంగా
వెలిగిపోతాయి వైభవంగా
కొద్ది సేపటి సంబరమైనా
వృద్ధిలోకి వచ్చామన్న భ్రాంతి
కలుగుతుంది
అసలు బ్రతుకులే భ్రాంతి
మూలాలైనప్పుడు
అర్థం లేదింక ఆ సొంతం
అభ్యున్నతికి

-మహబూబ్ కమల్

రించుకొంటూ అన్నాడొకడుః

అవన్నీ వినేకొద్దీ కృష్ణారావు మస్తిష్కం వేడెక్కిపోయేది.

ఈవిధంగా ఎందుకు జరిగిందాః అని బాధపడేవాడు.

అయినా క్షణికం రాజేశ్వరీనిజూసి అంతామరచిపోయేవాడు—

ఏవిధంగా నయినా అతని భవిష్యత్ నాశనం చేయకూడదు, వృద్ధిలోకిరావల సిన వాడు.

ఆమె ఆదరించిన విధంగా ఏనాడు

ానె తల్లి మీద ఆదరించలేదు.

రోజు తన కిష్టమయినవి వండి, కలిపి భోజనం తినిపిస్తుంది. వేళకు తను నిద్ర పోకపోయినా, మితిమీరి ప్రవర్తించినా ఆరోగ్యంపాడవుతుందని మందలిస్తుంది.

ఆమెకే నిజంగా కామేచ్చ ఒక్కటే వుంటే తన నేనాడో పిల్చి పిప్పిచేసేది,

"ఏమిటి అలోచిస్తున్నావు కృష్ణా" వెనకాలే వచ్చి కృష్ణారావు కండ్లు మూస్తూ అడిగింది రాజేశ్వరి,

"అబ్బే ఏంలేదు రాజీ" అతను ఆమె చేతికున్న గాజులు తడుముతూ సమాధానం ఇచ్చాడు

"కృష్ణా" రెండు చేతులు తీసివేసి అతనికి దూరంగా నిలబడి దూరంగా చూస్తూ నిలబడిందామె.

ఏమిటన్నట్లుగా చూశాడు కృష్ణారావు

"నేను నీ జీవితం నాశనం చేశాను కదూ"

"రాజీ ఆ విధంగా నేవన్నానా నీవు అమృతమూర్తివి రాజీ" ఆమె చేయి తీసికొని ముద్దు పెట్టుకొన్నాడు కృష్ణారావు

## మనిషిని సవాలుచేసే వినూత్న కంప్యూటర్

బొంబాయి, జూన్ 8

ప్రకృతిని, కాలాన్ని జయించడానికి మానవుడు పోరాటం సల్పుతున్న ఈ వైజ్ఞానిక యుగంలో మానవ మస్తిష్కానికి ధీటుగానిలబడి యాంత్రికపరంగా ఆలోచనా ప్రక్రియనిర్విరామంగా సాగించే కంప్యూటర్లు రాబోతున్నాయి. మానవుల నాడీవ్యవస్థ నిర్మాణాన్ని అధిగమించి మానవులను అన్నివిధాల సవాలు చేసేరోజు మరోదశాబ్దంలోపు అడుగు పెట్టబోతున్నది. మనిషి మెదడు కంటే ఈ కంప్యూటర్‌కు అమితమైన ఎక్కువ జ్ఞాపక శక్తి ఉంటుంది. అహ్మదాబాద్‌లోని భౌతిక పరిశోధనా ప్రయోగశాలలో ఈఆలోచనా యంత్రాలకు రూపకల్పన జరుగుతోంది. అతి సంక్లిష్టమైన మనిషిమెదడుకు, యంత్రాలకు మధ్య ప్రత్యక్ష అనుసంధానం ఈ కంప్యూటర్లు చేయగలుగుతాయి.

రెండు రోజుల తరువాత కృష్ణారావు పేర ఒక కవరు వచ్చింది అది వచ్చే సమయానికి అతను ఇంట్లో లేడు. రాజేశ్వరి వచ్చిన కవరు చింపి చదువసాగింది.

"చిరంజీవి కృష్ణను ఆశీర్వదించి మీ అమ్మ వ్రాయునది-

బాబూ నీ దగ్గరనుంచి అసలు క్షేమ సమాచారములు తెలియడంలేదు. నేను ఎన్ని జాబులు వ్రాసినా దానికి జవాబు కూడ ఈయడానికి తీరికుండటంలేదన్నమాట, నేను పంపిన గోంగూర పచ్చడి అందిందా. ఇంకా వుందా. అయినా ఏమిటో బాబు ఎంత కాలం ఈ పెధవ హోటల్ తిండి. ఇంటి దగ్గర ఆఫీసులో అలసిపోయి వచ్చిన నిన్ను ఆదరించి, సేద తీర్చేందుకు ఎవరో ఒక రుండాలిరా. అందుకే నిన్ను పెళ్ళి చేసుకోమంటున్నాను. దాని గురించి నీవు నాకు జవాబు కూడ ఈయడంలేదు.

బహుశా ఇది నా చివరి ఉత్తరం. ఇందులో కూడా నిన్ను వివాహంచేసుకోమని కోరుతున్నా బాబు నేనుపెద్దవాన్నయ్యాను పండిన పండు ఏనాడు రాలిపోతుందో చెప్పలేం. మానవులకి చనిపోతున్నా ఉంటాయంటావు కోరికలు. కాని నా కోరిక చనిపోయినా తీరేలా లేదు. అందుకే నిన్ను బాధపెట్ట తలచుకోలేదు. ఇంతవరకు పెట్టానురా. ఇక పెట్టనురా.

ఇట్లు

మీ అమ్మ

ఉత్తరం అంతా చదివి కవరులో మడిచపెట్టింది. ఎందుకో తల భారంగా అన్పించింది. ఆలోచిస్తున్న కొలది తన మీద తనకే అసహ్యం వేయసాగింది రాజేశ్వరికి. తన సుఖం కోసం ఒకరి పచ్చని జీవితాన్ని నాశనంచేస్తుంది తను కృష్ణారావునుదగ్గరకు పిలువకపోతే అతను ఏనాడో వివాహం చేసుకుని హాయిగా తలెత్తుకొని తిరగ గలిగేవాడు, అతనీనాడు వివాహానికి విముఖుడు కావడానికి తనే కారణం. కావలసిన కోరికలు తీరుతూంటే ఏం కావాలి। అందులోను మగవానికి బాధ్యతలకి దూరంగా ఉండాలనుకొనే వానికి.

ఏ విధంగానయినా అతని భవిష్యత్ నాశనం చేయకూడదు అభివృద్ధిలోకి రావలసినవాడు

సంఘంలోని రేపు అందరిఎదుట నిలబడి ఆమె నా భార్యఅని చెప్పినా కూడ తనకా అర్హతలులేవు.

చూసిన స్నేహితులు. బంధువులు కూడ ముక్కుమీద వ్రేలువేసికుంటారు.

విన్న తల్లి దుఃఖానికి దాసురాలవుతుంది.

అయినా తనకి సంఘంతో ప్రమేయం లేదు. దానికి ఒక నాలుకలేదు. ఇష్టం వచ్చినట్లు ఎవరు నాయకుడైతె వాని నోటితో అరుస్తుంది, ఒకనాడు పొగిడినవాడినే రెండవనాడు దూషిస్తుంది. కారణం దానికి అవసరంలేదు. కాని మారడంమాత్రంకావాలి, అంతవరకే దానికర్తవ్యం, తనెందుకు కృష్ణారావును

పదలుకోవాలి. తనకంటేసుఖాన్నిచ్చే వారిని పొందగలడా అతడు.

కాని అతన్ని విడువాలి. తనకోసం కాకపోయినా అతనికోసం దూరంచేసుకోవాలి. నిర్ణయించింది, అమెనీడ. మౌనంగానే ఆమోదించింది ఆమె మనస్సు.

ఆ రాత్రి కృష్ణారావు భోంచేస్తూంటే కదిపింది వివాహవిషయం. "నిన్ను చేసికోకూడదా రాజీ" నెయ్యివడ్డిస్తు వంగిన ఆమె ముఖంలోకి చూస్తూ అడిగాడు.

"నన్నా, నన్ను చేసికొని నీవేం సుఖపడతావు కృష్ణా, అయినా నేనంగీకరించొద్దా" ఎదుట పీటమీద కూర్చుంటూ అందామె.

"ఏం నేనంటే ఇష్టంలేదా"

ఆమె సమాధానం ఈయలేదు, కాసేపున్నతరువాత మజ్జిగపోస్తూ తిరిగి ఆమెచెప్పింది ఈవాళ మీ అమ్మగారి దగ్గరనుంచి జాబు వచ్చిందండి.

"ఆమెకెమీ పనీ పాటాలేదు". కృష్ణారావు తేలికగా తీసివేశాడు.

"అవునా, నీకక్కడ ఎక్కువయి పోయిందికదూ" నవ్వుతూ అడిగింది రాజేశ్వరి.

లేదా అన్నట్లుగానేచూసి, కంచంలోనే చేయి కడుక్కొని వెళ్ళాడు కృష్ణారావు.

"ఒకసారి మీ అమ్మగారిని చూసిరా" తువ్వాలందిస్తూ అంది రాజేశ్వరి.

"ఇప్పుడు ఖాళీలేదు" కృష్ణారావు నవ్వుతూ జవాబిచ్చాడు. ఆమె భోజనానికి కూర్చుంది. ఆమె లేచినపీటమీదనే కూర్చున్నాడు కృష్ణారావు ఆమెభోజనం చేస్తున్నంతసేపు కృష్ణారావు కూర్చోవడం అలవాటే. భోజనం అయిన తరువాత ఇద్దరుకలసి దొడ్డితలుపు గడియ వేస్తారు. కలసే మేడమీదకు వెడతారు.

"ఏం, ఇక్కడ పెద్ద గుర్రానికి పండ్లుతోముతున్నావా" క్షణం మౌనంగానే ఉండిపోయాడు కృష్ణారావు.

"నేను వెడితే ఇకరాను రాజీ"

చేతిలో ముద్ద కలిపినది కలిపినట్టుండగానే రాజేశ్వరి ఆశ్చర్యర్యపోయి చూసింది.

ఆమె చూడడంలో ఎందుకన్న భావనకూడ లేకపోలేదు.

"అమ్మ రానీయదు. వివాహం చేసుకాని పంపదు."

కృష్ణారావు ఆమె చెప్పేమాటలు వినకుండానే అక్కడనుంచి లేచి వెళ్ళిపోయాడు.

రాజేశ్వరి స్తబ్దురాలై కూర్చుండిపోయింది, కృష్ణారావును వివాహమాడమందేకాని తనను విడచి పొమ్మనలేదే. ఒకవేళ అతను వెళ్ళిపోతానన్న తను వెళ్ళనీయదు. అతను వెడితే తను బ్రతుకలేదు.

"అందుకని అతని భవిష్యత్తుకి అడ్డం నిలబడతావా పిచ్చిదానా ఏ స్త్రీ తనభర్త పరాయి ఆడదానితో కులుకుతుంటే సహించగలదూ, ఆమె వీడ సమాధానపరిచింది,

"తను పరాయి ఆడదా ! రాజేశ్వరి మనసు ప్రశ్నించింది.

అతనికి వివాహమయింది. అతనికి నీవే మవుతావు రాజేశ్వరి ఎటూ తేలు కోలేక మౌనం వహించింది. కాని–

ఆమె ఏదో నిర్ణయించుకున్నట్లుగా సగం అన్నంలోనే చేయి కడుక్కు-నిలేచి పోయింది.

కృష్ణారావు వెళ్ళిపోయాడు. లేదు తనే పంపాననుకొంది రాజేశ్వరి. కాని అతను వెళ్ళిపోతుంటే ఆమె కన్నీరాగ లేదు. కృష్ణారావుకు తెలియకుండానే పమిటచెంగుతో వత్తుకుంది.

"నీవు వెళ్ళేందుకు వీలులేదం"దా మనుకొందామె.

కాని ఆమాటలు కంఠంనుంచి వెలు వడేసరికే అతనుగేటుదాటిపోయాడు.

అతను వెళ్ళిపోడానికిముఖ్యకారణం తనే క్రితం రాత్రి భోజనం అయిం తరువాత కృష్ణారావును తిరిగి అడిగిం దామె వివాహంగురించి.

"రాజీ, నిజంగా నన్ను పెండ్లి చేపి కోమంటున్నావా"

ఆమె మౌనంగానే తలూపింది.

" నా వివాహనికి నీవువస్తావా!"

ఆమె ఏం సమాధానం ఇస్తుందో విందామని అడిగాడు అతను. కాని ఆమె సమాధానం ఈయలేదు చాలా సేపటి వరకు.

వస్తా, కృష్ణాతప్పకుండా" అనేసి ఆమె దుప్పటి కప్పుకొని దుఃఖించి నిద్రపోయింది.

ఎవరిదో చేయి భుజంమీద పడగానే వెనక్కి తిరిగి చూసింది రాజేశ్వరి.

ఆచార్యులుగారు నవ్వుతూ నిల బడ్డారు.

"బాబాయి" రాజేశ్వరి చిన్నపిల్లలా ఏడుస్తూ ఆయన హృదయానికి హత్తుకు పోయింది.

"మంచిపని చేశావమ్మా" ఆమె తల నిమురుతూ అన్నారాయన.

"నీకీ జన్మలో ద్రోహం చేసినా మరు జన్మలో మేలు చేస్తాడు రాజీ ఆ మువ్వగోపాలుడు" ఆశీర్వదిస్తూ అన్నారు ఆచార్యులుగారు.

వివాహనికి శుభలేఖ పంపాడు కృష్ణా రావు. రాజేశ్వరికి ఆ లేకచూసి భోజ నం కూడమాని రోజ స్తమానం దుఃఖిం చింది రాజేశ్వరి.

"అమ్మారాజీ, వివాహనికి వెళ్ళకపోతె నీవు బాధకొద్దీ రాలేదని బాధపడతాడు అతను. నీవు వివాహనికి వెళ్ళడమే నీ నిర్మలప్రేమకు నిదర్శనమమ్మా" అన్న ఆచార్యులగారి మాటలు చెవుల్లో గిం గుర్లు పెడుతున్నాయి.

ఆమె గేటుదాటుతూంటే ఆచార్యులు గారు తృప్తిగా నవ్వారు. కాని ఆమె పెదవులమీద మిగిలింది శుష్కదర హాసమే. తను గడిపిన మధుర రాత్రులు మరచిపోలేదు తన కృష్ణారావు—

నిజంగా ఆరోజురాత్రి తను రాధ అయింది. అంతవరకు కృష్ణుని వేణు గానం కోసం తలుపులు తీసికొని. చెవులు రిక్కించుకొని వినసాగింది

వేణుగానాలాపన తనకు పిలుపు. దాని కొసమే ఆమె నిరీక్షించసాగింది. పల్లె అంత నిద్రపోతూంది, వసంతఋతు వేమో చెట్టుమీద కోయిల కమ్మగా కూస్తుంది. చంద్రుడు ఏదో మునిగిపోతు న్నట్టుగా గబగబ పరుగుతీస్తున్నాడు

కృష్ణుడు వేణువునూదిండు- వాయు వు ఆ పవిత్రగానాన్ని రాధ చెవులకంద చేశాడు-మన్మధుడుకోరికలు అనేబాణాలు అవిసిరాడు. ఆమె బయాలుదేరింది. కాలి అందియలుఘల్లు ఘల్లు మంటున్నాయి. ఆమె శరీరకి ప్తమయిన కస్తూరికాసౌగం ధం పరిమళించసాగింది. రాధ తన ప్రియునికోసరమై తన నిర్ణీతమయిన పొదచెంతకు బయలుదేరింది. ఆమెలో ఆనందం పెల్లుబుకుతోంది. ఉద్వేగం కట్టలుదాటుతూంది, తనుతన కృష్ణయ్య గడపినవెన్నో ఉన్నాయి వెన్నెల రాత్రులు. ఏరాత్రి కారాత్రి ఒకప్రత్యేక అధ్యాయం ఏరాత్రికారాత్రి శృంగార పారిజాతానికి సుగంధాలు వెదజల్లే పూవు

రాధ నిలుచుంది పొదలచెంత, వేణు గానం ఆగిపోయింది, ఏవోమాటలు అస్పష్టంగా- అటువంటివే తను తన కిష్టయ్యతో చాలామారులు ఆడింది.కాని ఈమె ఎవరు; ఆ మాటలెవరివి? ఆ గొంతులు ఎవరివి. నీలివిలాగున్నాయే. నీలి, తన అక్కకూతురు నీలివా.

కృష్ణుడు వెన్నదొంగే కాకుండా కన్నెదొంగకూడానా. రాజేశ్వరి తనలో తనే భావనావీధులలో విహరించ సాగింది ఆమె మనసు తిరిగి ఈ లోకం లోకి చేరేసరికి.

ఆచార్యులుగారు పంపిన టెలిగ్రాం చూసి భార్యతోసహా పరుగుపెట్టుకు వచ్చాడు కృష్ణారావు.

గుమ్మంలోనే ఎదురయ్యారాయన. "నీ కోసమే రాజీప్రాణం కొట్టుమిట్టాడు తూంది ఆచార్యులుగారి వెనకాలే నడి చాడతను. రాజేశ్వరి హాస్పటల్ బెడ్ మీదుంది. కళావిహీనమై నిస్తేజమై ఉందామె మోము.

"పెండ్లికని బయలుదేరింది. కాని కారు ఏక్సిడెంటు అయింది."ఆచార్యులు గారే అన్నారు.

రాజేశ్వరి మోమును రెండుచేతుల లోకి తీసుకొన్నాడు కృష్ణారావు నుదుట కట్టు కట్టివుంది

అతనికండ్లవెంట కన్నీళ్ళు తిరి గాయి. రాజేశ్వరి తనను వెళ్ళిపొమ్మనీ తనుజీవించలేక వెళ్ళిపోయింది.

అతనిస్పర్శకోసమే ఎదురుచూస్తు న్నట్లు, ఆమెకనులు విప్పిచూసింది.

"కృష్ణా" ఆమెనుంచే వెలువడుతు న్నట్లుంది ఆ పిలుపు

"వచ్చావా" అన్నట్లు చూశాయి కండ్లు.

ఎందుకో ఆమె మోములో తృప్తి తోకూడిన ఆనందం కనిపించసాగింది.

"కృష్ణా" అస్పష్టంగా వినిపించిం దామె పిలుపు.

"నీభార్య ఏది"

కృష్ణారావు పద్మావతిని చూపించాడు.

ఒకసారి ఆమెపైపు చూసింది తదేకంగా రాజేశ్వరి. చూసి కృష్ణారావును తిరిగి చూసి అంది,

"పద్మ అదృష్టవంతురాలు కృష్ణా ఆమెను నామాదిరిగానే చూసుకో"

అవే ఆమెనోటినుంచి వెలువడిన చివరి మాటలు. ఆ మాటలతోపాటే ఆమె ఆత్మ గాలిలో కలిసిపోయింది.

"పోనీలే బాబూ భగవంతుడు ఆమెకీ ఒక్క మేలయినా కలుగచేశాడు" కృష్ణారావును బయటకు తీసికెడుతూ అన్నారు ఆచార్యులుగారు.

రెండురోజులు పోయింతరువాత తెలిసింది, రాజేశ్వరి అన్న చివరిమాట లోని అర్థం కృష్ణారావుకు, పద్మావతి ఆమె సవతి కూతురని. ★

# ఏ పోస్టల్ బ్యాగ్‌లో....

ఏ పోస్టల్ బ్యాగ్‌లో........
ఏ ఉత్తర ముంటుందో?!
పెండ్లి పిలుపులో?
చావు కబుర్లో?

ఉత్తరాల ప్రేమాయణమో?
అంబడిపూడి రామాయణమో?
గట్టెక్కిన విద్యార్థుల ధృవపత్రాలో?
తప్పిన మార్కుల జాబితాలో?
అభిమానుల ప్రశంసలో,
విమర్శకుల శాపాలో?
ఇంకెన్ని కోపతాపాలో?

అన్నిటినీ సహనంగా
మోసుకొస్తుంటారు పోస్టుమాన్లు
వాళ్ళు నిజంగా ఆదిశేషుడి అవతారాలేమొ?

-కమల్